జాతీయ దిన పత్రిక
# తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..
https://tholivelugu.com/
హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 99 22-4-2026 వెల: రూ.2/- పేజీలు: 06

విలేకరులు కావలెను
తొలివెలుగు జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..
www.epaper.tholivelugu.com
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.
Contacts
తెలంగాణ
94911 34365

## రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

### ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

- అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రీన్యూ భారీ సోలార్ ప్లాంట్
- రూ. 5,400 కోట్ల పెట్టుబడితో ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రం
- ఏప్రిల్ 23న శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి పైగా ఉపాధి అవకాశాలు
- ఏపీలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ సంస్థ



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రీన్యూ ఎనర్జీ గ్లోబల్ (=వచీవఓ) ముందుకొచ్చింది. ఈ మెగా ప్రాజెక్టుకు ఏప్రిల్ 23న ముఖ్యమంత్రి చంద్రబాబు, రీన్యూ సీఈఓ సుమంత్ సిన్హాతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 4,200 కోట్లతో 6 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ ప్లాంట్‌ను, మరో రూ. 1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను రీన్యూ నిర్మించనుంది. కేవలం 24 నెలల రికార్డు సమయంలోనే ఈ ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,100 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

- మిగతా 2వ పేజీలో



## చర్చలపై తొలగని ఉత్కంఠ


### అమెరికా, ఇరాన్ రెండో దఫా చర్చలపై కొనసాగుతున్న సందిగ్ధత

- నేడు ఇస్లామాబాద్‌లో మొదలుకావాల్సిన శాంతి చర్చలు
- అమెరికా సిద్ధపడినా మొండికేస్తున్న ఇరాన్
- ఒప్పందం కుదరకపోతే బాంబులేస్తామన్న ట్రంప్

టెహ్రాన్: హార్మూజ్ జలసంధి దిగ్బంధం, తమ కార్గో నౌకపై దాడి, స్వాధీనం ఘటనలతో ఆగ్రహావేశాలతో రగిలిపోతున్న ఇరాన్ పాకిస్తాన్‌కు శాంతి చర్చల బృందాన్ని పంపేదిలేదని తెగేసి చెప్పడంతో రెండో దఫా శాంతి చర్చలపై సందిగ్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అన్ని ఏర్పాట్లు చేశాక అతిథులు రాబోరన్న వార్త తెల్సి కంగుతున్న అతిథ్య పాకిస్తాన్ మరోమారు తమ దౌత్యమంత్రాంగాన్ని ముమ్మరంచేసింది. ఓ మెట్టు దిగిరావాలని అమెరికాకు సూచిస్తూనే మరోసారి చర్చలకొచ్చి సయోధ్యకు ప్రయత్నించాలని ఇరాన్‌కు హితబోధ చేస్తోంది. గత 24 గంటలుగా ఈ పరిస్థితిలో ఎలాంటి మార్పులేకపోగా కొత్తగా హిందూమహాసముద్రంలో ఇరాన్ నౌకను అమెరికా తమ అదీనంలోకి తెచ్చుకోవడంతో ఇరాన్ పాలకుల్లో కోపం మరింత ఎక్కువైంది. కనీసం గడువు తేదీని అయినా పొడిగించి.. మరోమారు సత్సల సయోధ్యకు యత్నించే అవకాశం తమకు ఇవ్వాలని ఇరుదేశాల నాయకత్వాలను పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మంగళవారం కోరారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ రాయబారం ఏ మేరకు సత్ఫలితాలనిస్తుందో మరి కొన్ని గంటల్లో తేలిపోనుంది. "ఇరాన్ మాతో సంప్రతింపులు జరపాలి. ఒప్పందం కుదిరితే ఇరాన్ మళ్లీ గొప్పదేశంగా అవతరించవచ్చు. అద్భుత దేశంగా ఎదగవచ్చు. మంచి ఒప్పందంతోనే

- మిగతా 2వ పేజీలో

## మోదీకి పేరు వస్తుందనే మహిళా బిల్లును అడ్డుకున్నారు



- మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై తీవ్రంగా స్పందించిన డీకే అరుణ
- మహిళలు చట్టసభల్లోకి రావడం విపక్షాలకు ఇష్టం లేదని ఆరోపణ
- డీలిమిటేషన్ వల్ల దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనేది అపోహ మాత్రమేనని వ్యాఖ్య


2లో



## నేటి నుంచే కేదార్‌నాథ్ దర్శనం

2లో

## మహిళల పొలిటికల్ కెరీర్ పై ఎంపీ పప్పు యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు



- పురుష నేతల గదుల్లో గడపకుండా మహిళలు రాజకీయాల్లో ముందుకు సాగలేరన్న పప్పు యాదవ్
- మహిళలను దోపిడీ చేయడం రాజకీయ సంస్కృతిగా మారిపోయిందని వ్యాఖ్య
- పప్పు యాదవ్‌కు నోటీసులు జారీ చేసిన మహిళా కమిషన్



## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న జగన్
- గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం వెనుకబాటులో ఉందని వెల్లడి
- ఉపాధి హామీ వ్యయం, పనిచేసిన కుటుంబాల సంఖ్య తగ్గాయని ఆరోపణ
- అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శ

2లో

## చర్చలు విఫలం..

- అర్ధరాత్రి నుంచే తెలంగాణ వ్యాప్తంగా బస్సులు బంద్..?
- చర్చలు విఫలం.. సమ్మెకు జేఏసీ గ్రీన్ సిగ్నల్
- వేతనాలు, బకాయిలపై నిలిచిన డెడ్‌లాక్
- అర్ధరాత్రి నుంచి బస్సులు బంద్.. ప్రయాణికులకు కష్టాలు
- ప్రభుత్వ తదుపరి చర్యలపై ఉత్కంఠ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు, ప్రభుత్వానికి మధ్య నెలకొన్న ప్రతిష్టంభన మరింత ముదిరింది. సచివాలయం వేదికగా ఐఏఎస్ అధికారుల కమిటీతో ఆర్టీసీ జేఏసీ (జీూజ) నాయకులు జరిపిన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకుండానే ముగిశాయి. సుమారు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ చర్చల్లో ఒక

- మిగతా 2వ పేజీలో






## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను..

- తన ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని విమర్శ
- విషయం ఉన్నవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరన్న హరీశ్ రావు
- రేపు సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని వెల్లడి

తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన చెప్పిన పని కోసమే తాను, వినోద్ కుమార్ తదితరులం వెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు.

- మిగతా 2వ పేజీలో

## మహిళల పొలిటికల్ కెరీర్ పై ఎంపీ పప్పు యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు

జాతీయ రాజకీయాల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు చుట్టూ చర్చ జరుగుతున్న తరుణంలో, బీహార్ ఎంపీ పప్పు యాదవ్ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్నే రేపుతున్నాయి. రాజకీయాల్లోకి వచ్చే మహిళల పట్ల బీహార్ స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. 90 శాతం మంది మహిళలు పురుష నాయకుల గదుల్లో గడపకుండా తమ పొలిటికల్ కెరీర్‌లో ముందుకు సాగలేరని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో మహిళలను దేవతలుగా కొలుస్తామని చెబుతూనే, వ్యవస్థలో వారికి కనీస గౌరవం దక్కడం లేదని ఆయన విమర్శించారు. మెజారిటీ పురుష నాయకులను 'రాబందులు'గా అభివర్ణిస్తూ, మహిళలను దోపిడీ చేయడం ఇప్పుడు ఒక రాజకీయ సంస్కృతిగా మారిపోయిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు షెహజాద్ పూనావాలా తీవ్రంగా మండిపడ్డారు. పప్పు యాదవ్ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మద్దతు ఉన్న నాయకుడు ఇలా మాట్లాడటం మహిళల పట్ల ప్రతిపక్షాల నీచమైన మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన బీహార్ మహిళా కమిషన్, పప్పు యాదవ్‌కు నోటీసులు జారీ చేసింది. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు వివరణ కోరుతూ, మీ సభ్యత్వాన్ని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది. మూడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

## రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

జాతీయ రాజకీయాల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు చుట్టూ చర్చ జరుగుతున్న తరుణంలో, బీహార్ ఎంపీ పప్పు యాదవ్ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్నే రేపుతున్నాయి. రాజకీయాల్లోకి వచ్చే మహిళల పట్ల బీహార్ స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. 90 శాతం మంది మహిళలు పురుష నాయకుల గదుల్లో గడపకుండా తమ పొలిటికల్ కెరీర్‌లో ముందుకు సాగలేరని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో మహిళలను దేవతలుగా కొలుస్తామని చెబుతూనే, వ్యవస్థలో వారికి కనీస గౌరవం దక్కడం లేదని ఆయన విమర్శించారు. మెజారిటీ పురుష నాయకులను 'రాబందులు'గా అభివర్ణిస్తూ, మహిళలను దోపిడీ చేయడం ఇప్పుడు ఒక రాజకీయ సంస్కృతిగా మారిపోయిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడు షెహజాద్ పూనావాలా తీవ్రంగా మండిపడ్డారు. పప్పు యాదవ్ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మద్దతు ఉన్న నాయకుడు ఇలా మాట్లాడటం మహిళల పట్ల ప్రతిపక్షాల నీచమైన మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన బీహార్ మహిళా కమిషన్, పప్పు యాదవ్‌కు నోటీసులు జారీ చేసింది. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు వివరణ కోరుతూ, మీ సభ్యత్వాన్ని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది. మూడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

సోలార్ పీవీ మాడ్యూల్స్, సెల్స్ తయారీకి అత్యంత కీలకమైన ఇంగోట్స్, వేఫర్లను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సోలార్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. 2015 నుంచి రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న రీన్యూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో రూ. 22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తోంది. తాజా ప్రాజెక్టుతో కలిపి రాష్ట్రంలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి పారిశ్రామిక ముఖచిత్రం మారనుందని నిపుణులు భావిస్తున్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది

టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. చారిత్రకంగా ఈ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండేదని, కానీ గత రెండేళ్ల టీడీపీ కూటమి పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆమోదించిన లేబర్ బడ్జెట్, పథకం కింద పనిచేసిన కుటుంబాల సంఖ్య, మొత్తం వ్యయం వంటి అన్ని కొలమానాల్లోనూ పనితీరు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. ఈ ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోందని జగన్ తెలిపారు. గత రెండేళ్లుగా జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు మందగించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. "టీడీపీ కూటమి ప్రభుత్వం అవినీతి, సంపదపై ఉన్న యావతోనే నిమగ్నమై ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టే సమయం వారికి లేదు" అని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మార్చుకొని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నేటి నుంచే కేదార్‌నాథ్ దర్శనం

కేదార్ నాథ్ ఆలయాన్ని దర్శించుకోవడానికి విచ్చేసే భక్తుల శివనామ స్మరణతో హిమాలయ పర్వత శ్రేణులు మార్మోగి పోను న్నాయి. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు బుధవారం ఉదయం 8 గంటలకు భక్తుల దర్శనం కోసం తెరుచుకోనున్నాయి. ఆరు నెలల శీతాకాల విరామం తర్వాత అక్షయ తృతీయ శుభ ఘడియల్లో కేదార్‌నాథ్ ఆలయం తెరచుకుంటోంది. ఉఖీమఠ్‌లోని ఓంకారేశ్వర ఆలయం నుంచి బాబా డోలీ (ఉత్సవమూర్తి) ఇప్పటికే కేదార్‌నాథ్ ధామ్‌కు చేరుకున్నారు.

ఈ ఏడాది చార్‌ధామ్ యాత్రకు భక్తుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. అధికారుల లెక్కల ప్రకారం.. ఇప్పటివరకు 14.5 లక్షల మందికి పైగా భక్తులు చార్‌ధామ్ యాత్ర కోసం నమోదు చేసుకున్నారు. ఇందులో ఒక్క కేదార్‌నాథ్ దర్శనం కోసమే 4,95,173 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం విశేషం. రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ 15,000 మంది భక్తులను దర్శనానికి అనుమతించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. ఆలయ ప్రాంగణంలో మొబైల్ ఫోన్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించారు. ఆలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకుని ఫోటోలు తీయడం, ఇన్‌స్టా గ్రామ్ రీల్స్ చేయడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# చర్చలు విఫలం..



ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, కార్మిక సంఘాలు తమ సమ్మె నిర్ణయానికే మొగ్గు చూపాయి. దీంతో ముందస్తుగా ప్రకటించినట్లుగానే ఈరోజు అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె ప్రారంభం కానుంది. కార్మికుల డిమాండ్లపై చర్చించేందుకు ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికారుల కమిటీతో జేఏసీ నేతలు ఈరోజు మధ్యాహ్నం భేటీ అయ్యారు. ప్రధానంగా వేతన సవరణ, పెండింగ్‌లో ఉన్న బకాయిల విడుదల, కార్మికుల సంక్షేమం వంటి పలు అంశాలను జేఏసీ ప్రతిపాదించింది. అయితే, ప్రభుత్వం వైపు నుంచి స్పష్టమైన హామీ లభించలేదని కార్మిక సంఘాలు ఆరోపించాయి. చర్చల అనంతరం బయటకు వచ్చిన జేఏసీ నాయకులు, ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అందుకే సమ్మెకు వెళ్లక తప్పడం లేదని స్పష్టం చేశారు. చర్చలు విఫలం కావడంతో ఆర్టీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల పరిధిలోని కార్మికులను అప్రమత్తం చేసింది. అర్ధరాత్రి ప్రారంభమయ్యే మొదటి షిఫ్ట్ నుంచి ఏ ఒక్క బస్సు కూడా బయటకు రాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చింది. కార్మికులంతా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని, తమ న్యాయమైన డిమాండ్లు తీరే వరకు వెనక్కి తగ్గేది లేదని యూనియన్ నేతలు భీష్మించుకున్నారు. ఈ క్రమంలో బస్టాండ్‌లు , డిపోల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించే అవకాశం కనిపిస్తోంది. అర్ధరాత్రి నుంచి బస్సులు నిలిచిపోనుండటంతో సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఉదయం పూట ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు , సుదూర ప్రాంతాలకు ప్రయాణించాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పండుగలు లేదా రద్దీ సమయాల్లో ఇలా సమ్మెకు వెళ్లడం రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది.

## మోదీకి పేరు వస్తుందనే మహిళా బిల్లును అడ్డుకున్నారు

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షాల తీరును ఆమె ఎండగట్టారు. మహిళలు చట్టసభల్లోకి రావడం ఇష్టం లేకే విపక్షాలు కుట్రపూరితంగా వ్యవహరించాయని ఆమె ఆరోపించారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ హుందాగా వ్యవహరించలేదని, మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే ప్రధాని మోదీకి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న భయంతోనే కాంగ్రెస్ దీనిని అడ్డుకుందని ఆమె మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారం కేవలం అపోహ మాత్రమేనని డీకే అరుణ అన్నారు. దేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విడగొట్టేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీడీపీ ప్రాతిపదికన డీలిమిటేషన్ చేయాలంటున్న సీఎం రేవంత్ రెడ్డి... ఆ సాకుతో హైదరాబాద్‌లోనే ఎక్కువ సీట్లు పెంచుకోవాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. ఈనెల 24న గవర్నర్ శివప్రతాప్ శుక్లా మహబూబ్ నగర్‌లో పర్యటించనున్నారని, 'ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్' విజేతలకు ఆయన బహుమతులు అందజేస్తారని వెల్లడించారు.

## బాణసంచా యూనిట్‌లో పేలుడు 13 మంది మృతి



త్రిస్సూర్: కేరళలోని త్రిస్సూర్ జిల్లాలోని ఓ బాణసంచా తయారీ యూనిట్‌లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ముండత్తికోడ్‌లో మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల వేళ చోటుచేసుకున్న పేలుడు ఘటనలో కనీసం 13 మంది ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు వీరి శరీరాలు ఛిద్రమయ్యాయని సమాచారం. పేలుడు శబ్దాలు కిలోమీటర్ల మేర వినిపించాయి. ఘటనలో ముగ్గురు మహిళలు సహా మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో 70 శాతం కాలిన గాయాలతో త్రిస్సూర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఈ నెల 26వ తేదీన త్రిస్సూర్ పూరమ్ పండుగ కోసం స్థానిక ఆలయం యాజమాన్యంలో పొలాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లలో బాణసంచా తయారీ చేపట్టారు. పేలుళ్లు ప్రారంభమైన సమయంలో అక్కడ కనీసం 40 మంది ఉన్నట్లు సమాచారం. ఎక్కువ మంది స్వల్పగాయాలతో ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు చెబుతున్నారు. అందరూ సమీప ముండత్తికోడ్, కుందన్నూర్ ప్రాంతాలకు చెందిన వారేనని, వలస కార్మికులెవరూ లేరని అధికారులు అంటున్నారు. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ప్రధాని మోదీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను..




కానీ తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఆరోపించారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని విమర్శించారు. రేపు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి న్యాయవాదులతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం తరఫున అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరఫున మాత్రం ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ వారితో తిరిగారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని అన్నారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి, తమ పార్టీ అధినేత కేసీఆర్ స్థాయి ఏమిటో తెలంగాణ ప్రజలకు నిన్నటి బహిరంగ సభలతో అర్థమైందని అన్నారు. కేసీఆర్ జగిత్యాల సభ ప్రసంగాన్ని 36 లక్షలమంది చూస్తే, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షలమంది మాత్రమే చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలిసి చేశారో లేక తెలియక చేశారో కానీ కేసీఆర్ సభ సమయంలోనే రేవంత్ రెడ్డి తన సభను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరి రేటింగ్ ఏమిటో తెలిసిందని అన్నారు.

# చర్చలపై తొలగని ఉత్కంఠ

అమెరికా ప్రతినిధి బృందం సంతోషంగా ఇస్లామాబాద్ నుంచి వెనుతిరుగుతుందని ఆశిస్తున్నా. రెండోదఫా చర్చలకు ఇరాన్ ముందుకు రాక తప్పదు. ఆ దేశానికి మరో మార్గమే లేదు. ఒకవేళ శాంతి ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై బాంబులేయడమే అత్యుత్తమ మార్గం. కాల్పుల విరమణ గడువును పొడిగించే ప్రసక్తే లేదు. గడువు పొడిగింపు అనేది నాకు ఏమాత్రం ఇష్టం ఉండదు"అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం సీఎన్‌బీసీ 'స్క్వాక్ బాక్స్'కార్యక్రమంలో స్పష్టంచేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ గడువు బుధవారంతో ముగుస్తుండటంతో బుధవారం ఏం జరుగుతుందోననే ఉత్కంఠ మరింత ఎక్కువైంది ఇరాన్ స్పందన కోసం పాక్ వేచిచూస్తోంది. "ప్రతినిధి బృందం పంపుతుందోలేదో అనే సందేశం కోసం మేం ఆశగా ఎదురుచూస్తున్నాం. కాల్పుల విరమణ గడువు ముగిసేలోపే రెండోదశ చర్చలు మొదలుకావడం అత్యంత కీలకం"అని పాక్ సమాచార శాఖ మంత్రి అతౌల్లాహ్ తరార్ మంగళవారం సాయంత్రం మీడియాతో చెప్పారు. చర్చలపై ఇరాన్ మంగళవారం స్పందించింది. "అమెరికా అధ్యక్షుడి చంచల మనస్తత్వం, అసంబద్ధ ప్రకటనలు, సంబంధంలేని వ్యాఖ్యానాలు, బెదిరింపులు, అమెరికా ప్రతినిధి బృందం చేసిన అతి డిమాండ్లతో మేం విసిగిపోయాం. ఫలవంతమైన చర్చలు జరుగుతాయనే నమ్మకం ఉంటేనే రెండోదశ చర్చలకు వస్తాం"అని ఇరాన్ విదేశాంగ శాఖ పతినిధి ఇస్మాయిల్ బఘేల్ తెలిపారు. ఇండోనేసియా, శ్రీలంక మధ్యలో హిందూ మహాసముద్రజలాల్లో ఇరాన్‌కు చెందిన 'ఎం/టీ టిఫానీ'నౌకను అమెరికా స్వాధీనం చేసుకుంది. హెచ్చరికల తర్వాత తమ బలగాలు నౌకపైకి దిగాయని అమెరికా ప్రకటించింది. ఈ నౌకను అమెరికాకు తరలించాలా లేదంటే మిత్రదేశంలోకి తరలించాలా అనేది మరో నాలుగు రోజుల్లో తేలుస్తామని అమెరికా తెలిపింది.

### దిగ్బంధనాన్ని ఛేదించిన జీ సమ్మర్

ఇరాన్‌కు చెందిన ముడిచమురు రవాణా నౌక 'జీ సమ్మర్'విజయవంతంగా అమెరికా దిగ్బంధనాన్ని చేధించుకుని అరేబియా సముద్రం దిశగా పయనిస్తోందని వార్తలొచ్చాయి. ఏ ఒక్క నౌక కూడా తమ దిగ్బంధనం నుంచి తప్పించుకోబోదని గొప్పలుపోయిన అమెరికాకు ఈ వార్త తలనొప్పిగా మారింది. హార్మ్యూజ్‌ను దాటేసి, ఏప్రిల్ 19వ తేదీన గల్ఫ్ ఆఫ్ ఒమన్‌నూ దాటేసిందని నౌకల ట్రాకింగ్ డేటా పేర్కొంది.

### ఆ 8 మందిని విడిచిపెట్టండి

### ఇరాన్‌కు ట్రంప్ పిలుపు

వాషింగ్టన్: ఇరాన్‌లో మరణ శిక్షను ఎదుర్కొంటున్న ఎనిమిది మంది మహిళలను వదిలేయాలని ఆదేశ



ప్రభుత్వాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. ఇస్లామాబాద్‌లో అమె రికాఇరాన్‌ల చర్చలు ప్రారంభమవుతాయని భావిస్తున్న వేళ ఆయనీ విజ్ఞప్తి చేయడం గమనార్హం. ఆరుగురు మహిళలు, ఇద్దరు యువతులకు సంబంధించిన ఫొటోలను ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో విడుదల చేశారు. 'మన మధ్య జరగబోయే చర్చలకు ఇది శుభారంభం అవుతుంది'అనే వ్యాఖ్యను జోడించారు.

తొలివెలుగు
జాతీయ దిన పత్రిక
మన భాష.. మన పత్రిక..





## సంతకు వచ్చే జనం కోసం చల్లని మజ్జిగ

- జన్నారంలో మూడో వారం కొనసాగిన పంపిణీ
- ప్రజల దాహార్తిని తీరుస్తున్న పీసీఆర్ ఫౌండేషన్

**తొలివెలుగు, జన్నారం:** భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకొస్తున్నాయి. ఇందులో భాగంగా జన్నారం మండల కేంద్రంలో పీసీఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిరవధికంగా కొనసాగుతోంది. మంగళవారం నాటితో ఈ కార్యక్రమం మూడో వారంలోకి అడుగుపెట్టింది. స్థానికంగా ప్రతి మంగళవారం జరిగే వారసంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు, వ్యాపారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. ఎండ తీవ్రతకు వారు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఫౌండేషన్ సభ్యులు చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా పీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ.. వేసవి తాపం నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతోనే ప్రతి మంగళవారం ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, పూదరి సత్యనారాయణ, తాటికొండ శ్రీనివాస్, తాళ్లపెల్లి రాజేశ్వర్, యూసుఫ్ బాయ్, పీసీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- క్రషర్ వద్దకు వెళ్లకుండా నేతల గృహ నిర్బంధం
- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ మండిపాటు



**తొలివెలుగు, రాజాపేట:** చల్లూరు రెవెన్యూ పరిధిలో సాగుతున్న అక్రమ మైనింగ్‌పై గళమెత్తుతున్న ప్రతిపక్ష నాయకులను పోలీసులు అక్రమంగా గృహ నిర్బంధం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్రమ మైనింగ్ వ్యవహారంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశామని, దీనిపై వాస్తవాలను నిరూపించేందుకు క్షేత్రస్థాయికి వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. పూర్తి ఆధారాలతో తాము క్రషర్ వద్దకు వెళ్లాలనుకుంటే, కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు హౌస్ అరెస్టులు చేయడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి, ఉప్పలయ్య గౌడ్, దగ్గుల విష్ణు, పులి చంద్రమౌళి, చింతల రాజు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి


- ధాన్యం కేంద్రాల్లో అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఆకస్మిక తనిఖీ
- తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించిన వైనం



**తొలివెలుగు, రాజాపేట:** రాజాపేట మండలంలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని చల్లూరు, బొందుగుల, పారుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల వద్దకు వెళ్లి ధాన్యం నాణ్యత, తూకం, రవాణా సౌకర్యాలపై ఆరా తీశారు. ధాన్యంలోని తేమ శాతాన్ని ఆయనే స్వయంగా యంత్రంతో పరిశీలించి, నిబంధనల ప్రకారం 17 శాతం లోపు తేమ ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమించవద్దని, ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వల్లపు ప్రదీప్, ఆర్.ఐ నర్సింలు, పీఏసీఎస్ కార్యదర్శి సిల్వేరు శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా భగవద్రామానుజుల తిరునక్షత్రోత్సవాలు





- శోభాయమానంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులు
- శాస్త్రోక్తంగా హోమాలు.. ప్రబంధ సేవా కాల పారాయణం
- సందడిగా తిరువీధుల్లో 'పురప్పాటు సేవ'

**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో భగవద్రామానుజుల తిరునక్షత్రోత్సవాలు (జయంతి) అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇందుకోసం ఇతర ప్రాంతాల నుంచి ఆరుగురు వేద పండితులను, అర్చకులను ప్రత్యేకంగా ఆహ్వానించామని ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్రాచార్యులు తెలిపారు.

ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఎదురుగా అర్చకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేసి, సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేక పీఠంపై అధిష్టింపజేసి, అర్చకులు భగవద్రామానుజుల ప్రబంధ సేవా కాల పారాయణం గావించారు. సాయంత్రం సమయంలో పండితుల వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయ తిరువీధుల్లో (మాడ వీధులు) 'పురప్పాటు సేవ'ను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరు వెంకటాచార్యులు, శ్రీధరాచార్యులు, మాధవాచార్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, నరేష్ కుమార్ ఆచార్యులు, ఆలయ అధికారులు సురేందర్ రెడ్డి, చంద్రమౌళి, సీతారామాచార్యులు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు వందలకే నెత్తుటి దాహం!

- ముత్యంపేటలో కిరాణా వ్యాపారి దారుణ హత్య.. భార్యకు తీవ్ర గాయాలు
- 4 గంటల్లోనే చాకచక్యంగా నిందితుడి అరెస్టు
- పోలీసు బృందాలను అభినందించిన సీపీ, డీసీపీ



**తొలివెలుగు, దండేపల్లి:** కేవలం రెండు వందల రూపాయల కోసం ఓ వ్యక్తి కిరాతకంగా వ్యవహరించి నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాడు. ఈ దారుణ ఘటన దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యంపేటలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్యంపేట గ్రామానికి చెందిన తూర్పాటి కనకయ్య (బుడగజంగం) ఈ నెల 19వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన బిల్లా శంకరయ్య నిర్వహిస్తున్న కిరాణా దుకాణం వద్దకు వెళ్లాడు. తన రేషన్ కార్డును కుదువ పెట్టుకుని రూ. 200 అప్పుగా ఇవ్వాలని అడిగాడు. తన వద్ద డబ్బులు లేవని, అక్కడి నుంచి వెళ్లిపోవాలని శంకరయ్య బదులిచ్చాడు. దీంతో కక్ష పెంచుకున్న కనకయ్య.. దుకాణం ముందు ఉన్న బట్టలకు నిప్పంటించాడు. ఇది గమనించిన వ్యాపారి శంకరయ్య, అతడి భార్య కళావతి మంటలను ఆర్పేందుకు అడ్డుగా వెళ్లారు. అప్పటికే కోపంతో ఊగిపోతున్న కనకయ్య తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో శంకరయ్య కడుపుపై అత్యంత బలంగా దాడి చేశాడు. అడ్డువచ్చిన భార్య కళావతి తల వెనుక భాగంలోనూ రాడ్‌తో కొట్టాడు. బాధితుల ఆర్తనాదాలు విని చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకునేలోపే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన దంపతులను చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శంకరయ్య ఏప్రిల్ 20వ తేదీ ఉదయం 8:12 నిమిషాలకు మృతి చెందాడు. అతడి భార్య కళావతి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

**ఎల్లారం క్రాస్ వద్ద నిందితుడి అరెస్టు:**

హత్య కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాశ్ ఆదేశాల మేరకు లక్షెట్టిపేట సీఐ రమణ మూర్తి, దండేపల్లి ఎస్ఐ తహశీనుద్దీన్, లక్షెట్టిపేట ఎస్ఐ సురేష్‌ల ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్లారం గ్రామ స్టేజ్ వద్ద పారిపోయేందుకు యత్నిస్తున్న నిందితుడు కనకయ్యను చాకచక్యంగా పట్టుకున్నారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీఐ, ఎస్ఐలతో పాటు సిబ్బంది మల్లేష్, శ్రీకాంత్, వసంత్, గణేష్, శ్రీనివాస్, కుమార్, నగేష్, సత్యనారాయణలను సీపీ, డీసీపీలు ప్రత్యేకంగా అభినందించారు.



## పొట్టేళ్ల పెంపకంలో కొత్త ఒరవడి!

- కొత్తజాలలో పొట్టేళ్ల ఫాంను సందర్శించిన జిల్లా పశువైద్యాధికారి మోతిలాల్
- దాణా ఖర్చు లేకుండా అధిక బరువు.. రైతులకు అధికారుల సూచనలు



తొలివెలుగు, రాజాపేట: పచ్చిక బయళ్లు తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో 'పాక్షిక సాంద్ర పద్ధతి'లో జీవాల పెంపకం రైతులకు లాభదాయకమని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్. మోతిలాల్ తెలిపారు. మంగళవారం రాజాపేట మండలం కొత్తజాల గ్రామంలో రైతు ఠాగూర్ రాజేందర్ సింగ్ నిర్వహిస్తున్న పొట్టేళ్ల ఫాంను ఆయన అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టేళ్లను ఎక్కువ సమయం పాకలోనే ఉంచి సూపర్ నేపియర్, జొన్న, మొక్కజొన్న వంటి గడ్డి జాతి, దశరథ గడ్డి వంటి పప్పు జాతి పశుగ్రాసాలను చాఫ్ కట్టర్ ద్వారా ముక్కలుగా చేసి మేపడం వల్ల జీవాలు త్వరగా ఎదుగుతాయని వివరించారు. ఈ పద్ధతిలో శారీరక శ్రమ తగ్గి శక్తి వృథా కాదని, ఫలితంగా పొట్టేళ్లు తక్కువ సమయంలోనే అధిక బరువు తూగుతాయని పేర్కొన్నారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి సలహాలతో రాజేందర్ సింగ్ దాణా ఖర్చు లేకుండా అధిక లాభాలు గడిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఏడీ డాక్టర్ గోపిరెడ్డి, రైతులు రాంరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.



## క్రషర్ పనులతో ఎమ్మెల్యేకు సంబంధం లేదు

- అనుమతుల మేరకే పనులు చేస్తున్నాం
- స్పష్టం చేసిన వెంచర్ నిర్వాహకులు
- అనుమతుల పత్రాలేవి?.. క్రషర్ నిర్వాహకుల వివరణపై పలు అనుమానాలు!
- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు క్లీన్ చిట్ ఇచ్చే ప్రయత్నం
- మీడియా ప్రశ్నలకు సమాధానం దాటవేత

**తొలివెలుగు, రాజాపేట:** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై వస్తున్న ఆరోపణలను చల్లూరు రెవెన్యూ పరిధిలోని 'శ్రీ కన్‌స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్' నిర్వాహకులు ఖండించారు. మంగళవారం వెంచర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేనేజింగ్ పార్ట్‌నర్లు కర్నాటి శ్రీదేవి, కర్నాటి యశ్వంత్ మాట్లాడారు. 2019 ఏప్రిల్‌లో 70 ఎకరాలకు డీటీసీపీ అనుమతులు పొందామని, అక్కడ రాయి ఎక్కువగా ఉండటంతో అభివృద్ధి పనుల కోసం అధికారుల అనుమతితోనే బ్లాస్టింగ్ చేస్తున్నామని వివరించారు. ఈ పనులకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కాగా, అన్ని అనుమతులు ఉన్నాయని చెబుతున్న నిర్వాహకులు.. సంబంధిత పత్రాలను విలేకరులకు చూపకపోవడం గమనార్హం. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు వారు సరైన సమాధానం దాటవేయడంతో సందేహాలు వ్యక్తమయ్యాయి.

జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..




# అక్షయ తృతీయ వేళ.. పారాయణల కోలాహలం!

- మణిద్వీప వర్ణనతో పులకించిన భక్తజనం
- భక్త బృందం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ



**తొలివెలుగు, రాజాపేట:** అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని రాజాపేట మండల కేంద్రంలో మంగళవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. 'జై శ్రీమన్నారాయణ భక్త బృందం' ఆధ్వర్యంలో స్థానిక చామకూర మల్లారెడ్డి నివాసంలో సామూహిక పారాయణ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్త బృందం సభ్యులు లలితా దేవి, విష్ణు సహస్ర నామాలను భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. గోవింద నామస్మరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో మార్మోగింది. ముఖ్యంగా మణిద్వీప వర్ణన పారాయణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అమ్మవారికి మంగళహారతి ఇచ్చి, నైవేద్యం సమర్పించారు. కుటుంబ సభ్యులు, సమీప నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిగ్రు భాగ్యలక్ష్మి, భోగ లత, ఉప్పల స్వప్న, నాళ్ల పద్మ, బెజుగం స్వప్న, పుష్పలత, రాజేశ్వరి, పరమేశ్వరి, చామకూర అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లగూడెంలో ఉచిత వైద్య శిబిరం

- ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి: సర్పంచ్ బాలరాజ్ రెడ్డి



**తొలివెలుగు, రాజాపేట:** గ్రామాల్లోని ప్రజలు తమ ఆరోగ్య విషయాల్లో నిత్యం అప్రమత్తంగా ఉండాలని మల్లగూడెం సర్పంచ్ జెన్నపల్లి బాలరాజ్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేట మండలం మల్లగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యులు గ్రామస్థులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన కవిత రాజు, పంచాయతీ కార్యదర్శి చక్రధారి, వార్డు సభ్యులు నీల కనకమ్మ రాములు, గొడుగు బ్రహ్మయ్య, నీల జహంగీర్, గొడుగు కల్పన కనకయ్య, బోయిని నాగరాజు పాల్గొన్నారు. అలాగే వైద్య సిబ్బంది ఉషారాణి, సులోచన, భాగ్యమ్మ, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- పోచంపల్లిలో ఉత్సాహంగా 'బడిబాట' ర్యాలీ
- ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు

**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని, విద్యార్థులను సర్కారు బడుల్లోనే చేర్పించాలని పోచంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత కోరారు. మంగళవారం పురపాలక కేంద్రంలో 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో బోధన సాగుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీహరిని, జ్యోతి, బోయ శ్రీనివాసులు, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద చెంతకు ఇందిరమ్మ గూడు!





- వైభవంగా గృహప్రవేశాలు.. లబ్ధిదారుల ఆనందం
- సందడిగా 'ఇందిరమ్మ' ఇళ్ల ప్రారంభోత్సవాలు!
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారం మరువలేం: లబ్ధిదారులు

**తొలివెలుగు, రాజాపేట:** రాజాపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం మంగళవారం పండుగ వాతావరణంలో సాగింది. యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ శ్రీరాములు, తహసీల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీడీవో నాగవేణి కలిసి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా పీడీ శ్రీరాములు మాట్లాడుతూ.. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అధికారులు లబ్ధిదారుల ఇళ్లలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, కుటుంబ సభ్యులతో కలిసి విందు భోజనం చేశారు. తమకు గూడు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వివేక్, సర్పంచులు కోయ మధు, రంగా నరేష్, రాంజీ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు బుడిగే పెంటయ్య గౌడ్, నరేష్, కేదారి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రినిటీ స్కూల్ వేడుకల్లో 'చిన్నారి' పట్టభద్రులు







- పిల్లలతో సమయం గడపండి.. సెల్ ఫోన్లు పక్కన పెట్టండి
- చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు
- సెల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలి: ఎంఈఓ గురువారావు
- ట్రినిటీ హైస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనం
- హాజరైన చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్

**తొలివెలుగు, చౌటుప్పల్:** విద్యార్థులు చదువులో రాణించినప్పుడే సమాజంలో గౌరవం, మంచి భవిష్యత్తు లభిస్తుందని చౌటుప్పల్ మండల విద్యాధికారి (ఎంఈఓ) గురువారావు అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ట్రినిటీ హైస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ సీఐ జి. మన్మథ కుమార్‌తో కలిసి ఆయన హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పూర్వం విశ్వవిద్యాలయాలకే పరిమితమైన గ్రాడ్యుయేషన్ డే సంస్కృతిని, నేడు పాఠశాల స్థాయిలోనే నిర్వహించి పిల్లల్లో ఉన్నత చదువులపై ఆసక్తి పెంచుతున్న పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్లు అలవాటు చేయవద్దని, ఇంటికి వచ్చాక కనీసం గంట సమయం వారితో గడిపి చదువుపై శ్రద్ధ చూపేలా చేయాలని సూచించారు. సీఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల మనోవికాసానికి ఇటువంటి వేడుకలు ఎంతో అవసరమన్నారు. విద్యను ఇష్టపడి చదవాలని కోరారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల కన్వీనర్ వెన్ రెడ్డి సంధ్యా రాజు, 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ చైర్మన్ కె.వి.బి. కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జని మంజుల, చింతల కరుణ, పబ్బు వంశీ, బడుగు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.









# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండగా నిలవాలి

- 28న భువనగిరిలో సుశ్రుత వైద్యుల 9వ జిల్లా మహాసభలు
- ఆత్మకూరు(ఎం)లో వార్షికోత్సవ కరపత్రాల ఆవిష్కరణ
- హాజరుకానున్న పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు

**తొలివెలుగు, ఆత్మకూర్(ఎం):** ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామీణ వైద్యులకు (ఆర్ఎంపీ) ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్ కోరారు. ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో సంఘం 9వ జిల్లా వార్షికోత్సవ మహాసభల కరపత్రాలను మంగళవారం ఆయన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రొయ్యల శంకర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెల 28వ తేదీన భువనగిరి పట్టణ కేంద్రంలోని మద్ది నర్సింహారెడ్డి గార్డెన్స్‌లో సంఘం 9వ జిల్లా వార్షికోత్సవ మహాసభలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. వారితో పాటు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ మనోహర్, జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎలె బాలకృష్ణ, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి తదితరులు విచ్చేస్తున్నారని వివరించారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బి.ఎల్. నారాయణ, గౌరవాధ్యక్షుడు ఆలేపు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అంబటి రవి కిరణ్, జిల్లా నాయకులు అంబటి రాజయ్య, మండల ప్రచార కార్యదర్శి మస్కు నరేందర్, కమిటీ సభ్యులు అత్రి, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి

**తొలివెలుగు, చౌటుప్పల్:** మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్న ఉద్యమకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని చౌటుప్పల్ ప్రాంతానికి చెందిన ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2009 నుంచి 2014 వరకు జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో చౌటుప్పల్ కేంద్రంగా నిర్వహించిన నిరాహార దీక్షలు, సడక్ బంద్, వంటావార్పు వంటి కార్యక్రమాల్లో ముందుండి పోరాటం సాగించామని తెలిపారు. ఈ క్రమంలో అనేక లాఠీఛార్జీలను ఎదుర్కొనడంతో పాటు, పోలీసు కేసుల కారణంగా 12 సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర నష్టాలను చవిచూశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జైలుకు వెళ్లిన తొలి విద్యార్థి జేఏసీ నాయకులు తమ ప్రాంతానికి చెందిన వారేనని గుర్తుచేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

- అర్హులైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించి, గృహ నిర్మాణం చేయాలి
- నెలవారీ పింఛన్లు, ఉచిత ఆరోగ్య కార్డులు, బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి
- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలి
- చురుకైన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను ఉద్యమకారులు కోరారు.



# నిరుద్యోగుల ఆశలపై కాంగ్రెస్ నీళ్లు

- రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?
- పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ ధ్వజం
- ఘనంగా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా మహాసభలు




**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఆర్భాటంగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు నిరుద్యోగులను నట్టేట ముంచిందని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ విమర్శించారు. మంగళవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కేపీ రమాదేవి ఫంక్షన్ హాల్‌లో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా 9వ మహాసభలను నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు మారోడు సిద్దేశ్వర్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. యువతను చైతన్యవంతులుగా చేయాల్సిన పాలకులు, వారిని మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల ఊబిలోకి నెట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను మత్తుకు బానిస చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. హక్కుల సాధన కోసం యువత రాజకీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పీవైఎల్ నిరంతరం పోరాడుతుందని, గ్రామ స్థాయి నుంచి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడాల బిక్షపతి, ఎఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీజాడి కుమార్, కోశాధికారి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, కోశాధికారి పగడాల శివ, జిల్లా కార్యదర్శి ఉదయ్, ఐఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు గోరుగంటి ముత్యాలు, బాలకృష్ణ, కొత్త నరసింహ, సర్వాన్, వెంకటేష్, మల్లేష్, సుధాకర్, ఆకుల కృష్ణ, షకిలం వెంకటేష్, మామిడాల భాను, గోరుగంటి నవీన్, శ్రీనాథ్, శివ, పాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు

# అధికారి నిర్లక్ష్యం.. చేనేత రుణమాఫీ దూరం

- ముద్ర లోన్ పత్రాలు కనిపించడం లేదంటున్న మేనేజర్
- రుణమాఫీకి నోచుకోని పల్లెర్ల కార్మికులు
- జిల్లా చేనేత, జౌళి శాఖ ఏడీకి బాధితుల వినతి

**తొలివెలుగు, ఆత్మకూర్(ఎం):** అధికారుల నిర్లక్ష్యం చేనేత కార్మికుల పాలిట శాపంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష రూపాయల లోపు ముద్ర రుణాల మాఫీ పథకం, అధికారుల పట్టింపులేని తనం వల్ల కొందరు అర్హులకు దక్కకుండా పోయింది. ఈ ఘటన ఆత్మకూరు (ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. పల్లెర్ల చేనేత సహకార సంఘం పరిధిలోని పలువురు కార్మికులు అరూర్‌లోని కెనరా బ్యాంకులో ముద్ర లోన్లు తీసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ తమకు కూడా వర్తిస్తుందని ఆశపడిన కార్మికులు సాయిని పురుషోత్తం, రాపోలు స్వామి, గుర్రం మల్లేషం, గుర్రం భిక్షపతిలకు నిరాశే ఎదురైంది. మాఫీ ఎందుకు కాలేదని వారు కెనరా బ్యాంక్ మేనేజర్‌ను సంప్రదించగా.. వారి లోన్ పత్రాలు బ్యాంకులో కనిపించడం లేదని, అందుకే మాఫీ కాలేదని ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో ఆందోళన చెందిన బాధిత కార్మికులు మంగళవారం చేనేత సహకార సంఘం అధ్యక్షుడు ఏలూరి సుదర్శన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని చేనేత, జౌళి శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ సహాయ సంచాలకులు (ఏడీ)ని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తాము ప్రతి నెలా క్రమం తప్పకుండా లోన్ డబ్బులు కట్టిన స్టేట్‌మెంట్‌లను ప్రామాణికంగా తీసుకొని, తమకు రుణమాఫీ జరిగేలా న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు పొడుగు వెంకటేష్, బాధిత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా.. కోమటిరెడ్డి దంపతుల ఉదారత!






- 151 మంది ప్రతిభావంతులకు రూ. 24.50 లక్షల పారితోషకం
- మునుగోడులో ఘనంగా ప్రతిభా పురస్కారాల అందజేత
- పేద విద్యార్థులకు అండగా సుశీలమ్మ ఫౌండేషన్
- సెల్‌ఫోన్, వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి: ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
- భవిష్యత్తులో పది మందికి సాయం చేసే స్థాయికి ఎదగాలి: కోమటిరెడ్డి లక్ష్మి

**మునుగోడు, న్యూస్‌టుడే:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు పెద్దపీట వేస్తున్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థులకు మంగళవారం వారు నగదు పురస్కారాలు అందజేశారు. తన మాతృమూర్తి పేరిట స్థాపించిన 'కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్' ద్వారా రూ. 24,50,000 విలువైన చెక్కులతో పాటు జ్ఞాపికలను పంపిణీ చేశారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రథమ స్థానం సాధించిన వారికి రూ. 25 వేలు, ద్వితీయ స్థానానికి రూ. 15 వేలు, తృతీయ స్థానానికి రూ. 10 వేల చొప్పున నగదును అందజేశారు.

**విద్య, వైద్యంలో సమూల మార్పులు..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. బడిని తాను గుడితో సమానంగా చూస్తానని, మానవ సేవే మాధవ సేవ అని నమ్ముతానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులు తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజం కోసం తనకంటే తన భార్య లక్ష్మి ఎక్కువ పరితపిస్తుందని, కరోనా కష్టకాలంలో రూ. 5 కోట్ల విలువైన నిత్యావసరాలు పంపిణీ చేయడంలో ఆమె పాత్రే కీలకమన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్, గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు సైతం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మన కోసం మనం బతకడంలో గొప్పేమీ లేదని, సమాజం కోసం బతకడమే అసలైన గొప్పతనమన్నారు.

**పదిమందికి సాయపడాలి: ఫౌండేషన్ చైర్‌పర్సన్ లక్ష్మి**

గత ఏడాది జూలై 6న పదో తరగతి విద్యార్థులకు (62 పాఠశాలలకు చెందిన 189 మందికి) పురస్కారాలు ఇచ్చామని, ఆ స్ఫూర్తితోనే ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు సాయం చేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి తెలిపారు. విద్యార్థులు తాము పొందిన సాయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, భవిష్యత్తులో స్థిరపడ్డాక పది మందికి సాయం చేసే స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.







# గ్రామం మధ్యలోనే ప్రభుత్వ భవనాలు



- ఊరి బయట నిర్మిస్తే ప్రజలకు ప్రయోజనం శూన్యం
- స్థలం లేకుంటే కొనుగోలు చేసైనా మధ్యలోనే కట్టాలి
- రహదారుల నిర్మాణంలో మూలమలుపులు ఉండొద్దు
- పంచాయతీరాజ్ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**తొలివెలుగు, మునుగోడు:** ప్రజల సౌకర్యార్థం నిర్మించే గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ, ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలు గ్రామం మధ్యలోనే ఉండాలని, ఊరికి ఎక్కడో దూరంగా నిర్మిస్తే వాటివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ (పీఆర్) శాఖ అధికారులతో నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, భవనాల అభివృద్ధిపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 161 గ్రామపంచాయతీల్లో నూతన భవనాల ఆవశ్యకత, నిర్మాణంలో ఉన్న భవనాల ప్రగతిపై ఆరా తీశారు. భవన నిర్మాణాలకు గ్రామం మధ్యలో ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోతే, అవసరమైతే ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేసైనా అక్కడే నిర్మించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ జనాభాను బట్టి పంచాయతీలను గ్రేడ్లుగా విభజించి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అంచనాలు రూపొందించాలన్నారు. మండల కేంద్రాల్లోని పంచాయతీ భవనాలను మునుగోడు క్యాంపు కార్యాలయం నమూనాలో ఆదర్శంగా నిర్మించాలని సూచించారు.

**నాణ్యత బాధ్యత మీదే:**

నియోజకవర్గంలో నూతనంగా మంజూరైన 58 పీఆర్ రోడ్ల నిర్మాణంలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. రోడ్ల పనుల్లో స్థానికులను భాగస్వాములను చేయాలని, ప్రమాదాలకు నిలయంగా మారే మూలమలుపులు లేకుండా రోడ్లు నేరుగా ఉండేలా అలైన్‌మెంట్ చేయాలని చెప్పారు. "ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది.. ఆ నిధులతో పనులు నాణ్యతగా, ప్రజలకు ఉపయోగపడేలా చూసే బాధ్యత మీది" అని అధికారులకు తేల్చి చెప్పారు. వీలైనంత త్వరగా పనుల అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నల్గొండ పీఆర్ ఈఈ గిరిధర్, డీఈలు భాలుచందర్, నాగేశ్వరరావు, వివిధ మండలాల ఏఈలు పాల్గొన్నారు.



జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..



# డబ్బింగ్ స్టూడియోలో ఉస్తాద్ భగత్ సింగ్..


పవన్  పవన్ కల్యాణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్  హరీష్ శంకర్ (ఝుతీఅంష్ట్ర ంష్ట్రుఅఝుతీ) డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.  ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ పాటలు కంపోజ్ చేస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ఎస్ థమన్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలియజేశారు. ఈ క్రేజీ న్యూస్‌ను ఇప్పటికే అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. కాగా ఈ చిత్రాన్ని మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది పవన్ కల్యాణ్ టీం. తాజాగా అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు పవన్ కల్యాణ్. ఉస్తాద్ భగత్ సింగ్ కోసం డబ్బింగ్ మొదలు పెట్టాడు. పవన్ కల్యాణ్ స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న స్టిల్‌ను మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. పవన్ కల్యాణ్‌తోపాటు డైరెక్టర్ హరీష్ శంకర్, మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ ను కూడా చూడొచ్చు. మొత్తానికి రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో పవన్ కల్యాణ్ టీం ఏదో అప్‌డేట్‌తో అభిమానులను ఖుషీ చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ సాంగ్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి.గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



# ఆ ఇంట్లో నాకూ హక్కుంది.. నటుడు విజయ్‌పై భార్య సంగీత మరో పిటిషన్

ప్రముఖ తమిళ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్‌కు ఆయన భార్య సంగీత నుంచి మరో కొత్త షాక్ తగిలింది. వీరిద్దరి మధ్య జరుగుతున్న విడాకుల వివాదంలో తాజాగా ఆమె చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో ఒక కీలక పిటిషన్‌ను దాఖలు చేసింది. విడాకుల కేసు విచారణ పూర్తయ్యే వరకు చెన్నైలోని నీలంకరైలో ఉన్న తమ సొంత నివాసంలోనే ఉండేందుకు అనుమతి ఇవ్వాలని ఆమె కోర్టును కోరింది. ఒకవేళ విడాకుల ప్రక్రియతో ముందుకు వెళ్తే ఆ ఇంటిని ఖాళీ చేయాలని విజయ్ తరఫు న్యాయవాదులు తనను హెచ్చరించారని, అయితే బ్రిటీష్ పౌరసత్వం కలిగిన తనకు చెన్నైలో ప్రత్యామ్నాయ నివాసం లేదని సంగీత పేర్కొన్నారు. విజయ్ హోదాకు తగినట్లుగా తన పిల్లలతో కలిసి ఆ ఇంట్లో నివసించే హక్కు తనకు ఉందని ఆమె తన పిటిషన్‌లో స్పష్టం చేసింది. విజయ్‌కు ఒక ప్రముఖ నటితో ఉన్న సంబంధమే ఈ గొడవలకు కారణమని, దీనివల్ల 2021 నుంచి తాను తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తున్నానని సంగీత ఆరోపించారు. విడాకుల సెటిల్‌మెంట్‌లో భాగంగా భారీ మొత్తంలో భరణం కూడా కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించి ముఖ్యమంత్రి అభ్యర్థిగా సిద్ధమవుతున్న తరుణంలో, ఈ వ్యక్తిగత వివాదం రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పిటిషన్‌పై స్పందించిన కోర్టు విజయ్‌కు నోటీసులు జారీ చేసింది, తదుపరి విచారణను 2026, ఏప్రిల్ 20కి వాయిదా వేసింది.





# ఆ రోజు రావాలి

సోషల్‌మీడియాలో తరచూ ట్రోలింగ్ ఎదుర్కొనే నటి, యాంకర్ అనసూయ ఇటీవల హోలీ సంబరాల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. అక్కడ ఆమె మాట్లాడుతున్న సమయంలో కొందరు ఆంటీ.. ఆంటీ.. అంటూ గట్టిగా కేకలు వేయడం.. అందుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. కొందరు ఆ వీడియోకు వచ్చిన కామెంట్స్ తో రీల్స్ కూడా చేశారు. దీంతో ఆ రీల్స్ గురించి నటి పోస్ట్ పెట్టింది. వయసును బట్టి హేళన చేయడం, మహిళలపై వివక్ష చూపడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. అందరూ నాకెందుకులే అని వదిలేస్తూ వెళ్తే ఇలాంటివి సాధారణం అవుతాయని చెప్పింది. తాను ఉన్నది ఉన్నట్లు చెప్పడానికి మొహమాట పడనని, ఇతరుల బాధలో కూడా వినోదం వెతికే వారిని, కనీస సానుభూతి, సామాజిక బాధ్యత లేని వారిని సమాజం నిలదీసే రోజు రావాలని పేర్కొంది.



# బర్త్ డే ట్రీట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'పెద్ది'. ఉప్పెన సంచలనం తర్వాత డైరెక్టర్ బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తోన్న రెండో సినిమా ఇది. దీంతో ఇప్పటికే ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పై భారీగా హైప్ నెలకొంది. ఇందులో అచ్చియ్యమ్మ పాత్రలో  బాలీవుడ్ అందాల భామ జాన్వీ కపూర్ నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇవాళ ఆమె పుట్టినరోజు సందర్భంగా డైరెక్టర్ స్పెషల్ వీడియోను పంచుకొని విషెస్ తెలిపాడు. 'మీతో కలిసి వర్క్ చేయడం నాకు ఇష్టం. మీ పవర్‌ఫుల్ పాత్రను సిల్వర్ స్క్రీన్‌పై ప్రేక్షకులు చూడడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని క్యాప్షన్ ఇచ్చాడు. ఇక సమ్మర్ కానుకగా ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి ఇటీవలే 'రై రై రా రా' సెకండ్ సింగిల్ విడుదలైంది. రికార్డింగ్ బ్రేకింగ్ వ్యూస్ తో యూట్యూబ్ లో ట్రెండ్ అవుతోంది. ఇక పెద్ది మూవీ తర్వాత జాన్వీ దేవర 2 చిత్రంలోనూ కనిపించనుంది. మరోవైపు అటు హిందీలోనూ వరుస సినిమాలతో బిజీగా ఉంటుంది.